**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.27.10.2018.**

# ఈవ్‌టీజింగ్ చేస్తు పట్టుబడిన 44 మంది ఈవ్‌టీజర్స్‌కు మహిళా రక్షక్ కేంద్రంలో కౌన్సిలింగ్

సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలకు క్షేత్రస్థాయిలో పరిష్కార మార్గాలు చూపి వారికి తగు రీతిలో న్యాయం చేసి, మరియు వారికి సాధికారికతను అందించేందుకు, మహిళలకు భద్రత మరియు రక్షణ కలిగించేందుకు "మహిళా మిత్ర" ద్వారా శాఖాపరమైన చర్యలు తీసుకుంటూ విజయవాడ నగర పోలీస్ శాఖ కృషి చేస్తున్న విషయం విధితమే. ఇందులో భాగంగా నగరంలో సమస్యాత్మక ప్రదేశాలను గుర్తించి ఆయా ప్రాంతాల్లో మహిళలు మరియు యువతులపై ఈవ్‌టీజింగ్‌కు పాల్పడుతున్న వ్యక్తులను మహిళా రక్షక్ బృందాలు గుర్తించి వారిని అదుపులోకి తీసుకుని, పట్టుబడ్డ ఈవ్‌టీజర్లలో మార్పు తీసుకువచ్చేందుకు కౌన్సిలింగ్ ప్రక్రియ నిర్వహిస్తున్న విషయం విధితమే.

విజయవాడ ది.27.10.2018న పట్టుబడిన 44 మంది ఈవ్‌టీజర్స్‌కు మహిళా పోలీస్‌స్టేషన్ నందు కౌన్సిలింగ్ ఇవ్వడం జరిగింది. ఈ కౌన్సిలింగ్‌కార్యక్రమంలో ఏసిపి శ్రీ వి.వి.నాయుడు గారు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి దశనుండి సమాజంలో భాద్యత గల పౌరుడుగా ఎదగాలిని, కాని సమాజానికి తలనోప్పిగా మారకూడదని అన్నారు. ప్రస్తుతం యువతలో రోజు రోజుకి విధ్యా పరిజ్ఞానం తగ్గిపోతుందని అసలు కనీస అవగాహన లేకుండా వారి విధ్యను కొనసాగిస్తున్నారని అన్నారు. చదువు పై ఇష్టం లేక పోతే ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాది పథకాలను ఉపయోగించు కోవాలని చెప్పారు. తల్లి దండ్రులు కష్టపడి ఇస్తున్న డబ్బుని విలాసాలకు ఖర్చు చేసి మరలా ఇటువంటి చర్యలకు పాల్పడటం సరికాదని సూచించారు. తల్లి దండ్రులు తమ వృత్తులలో పడుతున్న కష్టాన్ని ప్రతి ఒక్కరు గమనించాలన్నారు. యుక్తవయస్సు నుండే సామజిక భాద్యతను అలవరచుకోవాలని, చట్టాలకు లోబడి ఉండాలన్నారు. మరీ ముఖ్యంగా చాలా మంది డ్రైవింగ్ లైసెన్స్ లేకుండా మరియు వాహనలకు ఇన్సూరెన్స్ లేకుండా వాహనాలు నడుపుతున్నారని, వీరు చేసే చిన్న తప్పిదంతో కుటుంబాలు నష్ట పోతున్నాయని, తప్పకుండా లైసెన్స్‌ను కల్గిఉండాని మరియు వాహనాలకు ఇన్సూరెన్స్ లేకపోతే తప్పకుండా ఇన్సూరెన్స్ చేయించాలని సూచించారు.

ఈ కౌన్సిలింగ్‌ని ఒక అవకాశంగా తీసుకుని తమ బుద్ధిని మార్చుకొని దానినిఆచరణలో చేసి చూపించాలన్నారు. సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నైపుణ్యాన్ని పెంచుకోవాలన్నారు. వ్యక్తిగత క్రమశిక్షణ అనేది ఉంటే తప్పకుండా జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారని ఈవ్‌టీజర్స్‌కు సూచించారు.

ఈ కౌన్సిలింగ్ కార్యక్రమంలో మహిళా పోలీస్‌స్టేషన్ ఏసిపి శ్రీ వి.వి.నాయుడు మరియు మహిళా మిత్ర సభ్యులు, మహిళా రక్షక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --